నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

శుక్రవారం 6 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 6, 2023
NIZAMABAD



మానాలలో మంత్రి వేములకు మద్దతు ప్రకటిస్తూ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న ముదిరాజ్ కులస్తులు

## గిరిజనులకు పోడు పట్టాలిచ్చిన
# ఘనత కేసీఆర్‌దే..

- మానాల గ్రామాభివృద్ధి కోసం రూ.100 కోట్లకు పైగా ఖర్చు చేశాం
- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- మానాల గ్రామం, తండాలు, భీమ్‌గల్‌లో పర్యటన.. పలు అభివృద్ధి పనుల ప్రారంభం

**గిరిజనులకు** పెద్దపీట వేసింది, పోడు పట్టాలు ఇచ్చింది సీఎం కేసీఆరే. మీ భూములకు మిమ్మల్ని రాజుల్ని చేసింది కేసీఆరేనని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఇన్నేండ్లలో గిరిజనుల కోసం ఆలోచించిన నాయకుడు కేసీఆర్ తప్ప ఇంకా ఎవరైనా ఉన్నారా అన్నది ఆలోచించాలని సూచించారు. గురువారం భీమ్‌గల్, మానాల తండాల్లో పర్యటించిన వేముల.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మానాలలో 762 మంది గిరిజన రైతులకు 1750 ఎకరాల పోడు పట్టాలు అందజేశారు. బీజేపీ, కాంగ్రెస్ మాటలు నమ్మితే మోసపోతామని మంత్రిహెచ్చరించారు.

– కమ్మర్‌పల్లి/భీమ్‌గల్, అక్టోబర్ 5

వివరాలు 8లో



- కానిస్టేబుల్ ఫలితాల్లో జిల్లా వాసుల ప్రతిభ
- పెద్ద సంఖ్యలో ఎంపికైన యువత
- కోకల్‌దాస్ తండాలో ఒకే ఇంట్లో నలుగురు..
- షేకాపూర్‌లో ముగ్గురు అన్నదమ్ములు..
- రావుట్లలో భార్యాభర్తల ఎంపిక
- మొన్న జాబ్.. నిన్న పెండ్లి..
- తిమ్మారెడ్డి జంటకు తీపిగుర్తు



బుధవారం జాబ్.. గురువారం వివాహ బంధంతో ఒక్కటైన సురేశ్, శిరీష

# పట్టుబట్టి.. కొలువు కొట్టి..

**కానిస్టేబుల్** పరీక్షా ఫలితాల్లో ఉమ్మడి జిల్లా వాసులు ప్రతిభ చాటారు. పట్టుబట్టి కొలువు కొట్టారు. నిజామాబాద్ జిల్లాలో 648 మంది, కామారెడ్డిలో 403 మంది ఎంపికయ్యారు. ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత శిక్షణ శిబిరాల్లో ట్రైనింగ్ తీసుకున్న వారిలో చాలా మంది ఉద్యోగాలు సాధించారు. యువత కోసం కేసీఆర్ సర్కారు భారీగా జాబ్ నోటిఫికేషన్లు ఇచ్చింది. అన్ని విభాగాలు కలిపి లక్షకుపైగా ఉద్యోగాల భర్తీకి ప్రకటనలు జారీ చేసింది. గ్రూప్స్‌తోపాటు పోలీసు, రెవెన్యూ, హెల్త్ తదితర విభాగాల్లో వేలాదిగా ఉన్న ఖాళీలను భర్తీ చేసింది. ఈ క్రమంలోనే ఇటీవల పోలీసు కానిస్టేబుళ్ల ఎంపిక పరీక్ష నిర్వహించి, తాజాగా ఫలితాలు విడుదల చేసింది. ఉమ్మడి జిల్లా యువత సత్తా చాటి జాబ్ సాధించారు. ఒకే ఇంట్లో నలుగురు, మరో ఇంట్లో ముగ్గురు ఇలా కలల కొలువులను దక్కించుకున్నారు.

–ఎల్లారెడ్డి/మద్నూర్/సిరికొండ/వర్ని, అక్టోబర్ 5

వివరాలు 4లో

# చరిత్ర తిరగరాయాలె..

- మీకోసం ఎంతో చేశా.. ఆశీర్వదించండి
- స్పీకర్‌గా చేసిన వారు ఓడిపోతారన్నది గతం
- నన్ను గెలిపించి చరిత్రను మార్చాలె..
- సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి
- నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం



మున్నూరు కాపు కుల సంఘ సభ్యులతో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం

‘**మంత్రి పదవులు** చాలాసార్లు చేశా. అత్యున్నత స్థానమైన, రాజ్యాంగబద్ధ పదవి స్పీకర్‌గా ఉన్నా. ఇంతకు మించిన పదవులు నాకొద్దు. ఇప్పటిదాకా చాలామంది స్పీకర్‌గా పదవులు చేసిన వారు తర్వాతి ఎన్నికల్లో ఓడిపోయింగ్రు. చరిత్ర చెబుతున్నది అదే. కానీ మీరు చరిత్రను తిరగరాయాలె. నేను మీతో మమేకమయ్యా. ఏ అవసరమున్నా తీర్చిన. మీరు ఆశీర్వదించి నన్ను గెలిపించి కొత్త చరిత్రను లిఖించాలె.’

– స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

మధ్య పేజీల్లో



డిచ్‌పల్లిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి

# నేడు హరీశ్‌రావు.. రేపు కేటీఆర్

- డిచ్‌పల్లికి వైద్యారోగ్య శాఖ మంత్రి
- కామారెడ్డికి రామన్న
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేలు

వివరాలు IV లో...

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



వివరాలు 8లో

## ప్రజల కోసం జీతగాడిలా పని చేస్తా

